01ATP03F_01ATP03F.qxd 03-09-2023 PM 11:18 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 04 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

కదిరిలో ఘోర రోడ్డు ప్రమాదం

- జాతీయ రహదారిపై ఆటోను ఢీ కొన్న కారు
- నలుగురు మృత్యువాత.. మరో నలుగురికి గాయాలు
- మృతులంతా ఒకే తాండాకు చెందిన వారే
- తాండాలో విషాధఛాయలు
- న్యాయం చేయాలని ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు
- తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి పల్లె

ఘటన ప్రదేశంలో చెల్లా చెదురుగా పడిన మృతదేహాలు

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోదిస్తున్న కుటుంబ సభ్యులు

చిన్నస్వామి నాయక్

భాస్కర్‌నాయక్

ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు, బంధువులు

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని బైటాయించిన కుటుంబ సభ్యులు, నాయకులు

కదిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

కదిరిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీ కొనడంతో ఎర్రదొడ్డి సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో ఏకంగా నలుగురు మృతువాత పడ్డారు. ఆదివారం ఈ ప్రామదం జరిగింది. ఘటన స్థలంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో తీవ్రంగా గాయపడిన మహిళను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మృతులంతా బుక్కపట్నం మండలం మదిరేబైలు తాండాకు చెందిన వారు కావడంతో తాండాలో విషాధఛాయలు అలుముకున్నాయి. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు బుక్కపట్నం మండలం మదిరేబైలు తాండాకు చెందిన వారు ఆటోలో కదిరికి వస్తుండగా ఎర్రదొడ్డి సమీపంలో జరిగిన ప్రమాదంలో ఆటోలో ఉన్న చిన్నస్వామి నాయక్ (35), భాస్కర్‌నాయక్ (45), చలపతినాయక్ (35) అక్కడికక్కడే మృతి చెందారన్నారు. తీవ్రంగా గాయపడిన శ్రీలేఖను మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలిస్తుండగా మార్గ మద్యంలో మృతి చెందినట్లు తెలిపారు. కారులో ఉన్న రజినీస్, రామ్మోహన్‌కు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న యుపిహెచ్ పోలీసులు హుటాహుటిన ఘటన సంఘటనకు చేరుకుని మృతి చెందిన వారిని పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కదిరి పోలీసులు తెలిపారు. మృతులంతా ఒకే తాండాకు చెందిన వారే :

కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న వారు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాధం నింపింది. మృతులంతా బుక్కపట్న మండలం మదిరేబైలు తాండాకు చెందిన వారు వ్యక్తిగత పనుల నిమిత్తం అందరూ కలిసి కదిరికి వెళ్లి వస్తామని కుటుంబ సభ్యులకు తెలిపి వెళ్లిన వారు కొన్ని గంటల్లోనే విగత జీవులుగా మారడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.

తాండాకు విషాధ ఛాయలు : ఒకే టాండాకు చెందిన నలుగురు ఒకే రోజు మృతి చెందడంతో తాండాలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న ఇంటి పెద్దలు మృతి చెందడంతో వారి రోధనలు మిన్నంటాయి. మృతి చెందిన చిన్నస్వామి నాయక్ భార్య విజయభాయి, నర్పంచుగా ఉన్నారు. ఇంటి పెద్దలు మృత్యు వాత పడటంతో కుటుంబ సభ్యుల ఆర్థనాధాలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మిన్నంటాయి.

అయ్యా మాకింకెవ్వరు దిక్కు :

రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్దలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను చూసి బోరున విలపించారు. మాకింక్కెవ్వరు దిక్కు అంటూ వారు రోధించిన తీరు పలువురిని కంటతడిపించాయి. మృతులకు చెందిన చిన్న పిల్లలు మృతదేహాలపై పడి రోధించడంతో అక్కడున్న వారు కన్నీటి పర్యంతమయ్యారు. త్వరగా వస్తామని చెప్పి వెళ్లిన వారు అంతలోనే అనంత లోకాలకు వెళ్లారంటూ ఆ కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు.

ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు, బంధువులు :

నిర్లక్ష్యంగా కార్‌డ్రైవింగ్ చేసిన రజినీస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన రజినీస్‌రెడ్డిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సీఐలు సూర్యనారాయణ, మధులు ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి డా.పల్లె :

మదిరేబైలు తాండాకు చెందిన నలుగురు మృత్యువాత పడిన ఘటనను తెలుసుకున్న మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకుని ఆ మృతదేహాలను పరిశీలించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొ కుటుంబానికి 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వైద్యులతో మాట్లాడి పోస్టుమార్టం త్వరగా అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు.

రోడ్డుపై బైటాయించిన కుటుంబ సభ్యులు నాయకులు :

మృతుల కుటుంబ సభ్యలకు న్యాయం చేయాలని ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ముందు ఉన్న రోడ్డుపై కుటుంబ సభ్యులు, నాయకులు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

అన్యాక్రాంతమైన వక్ఫ్‌బోర్డు భూములు పరిరక్షించిన ఘనత సీఎం జగన్‌దే

- మైనార్టీల పక్షపాతి సీఎం జగన్ - వైఎస్.శర్మిల పార్టీ విలీనం ఆమె వ్యక్తిగతం
- దొంగ ఓట్లతో గద్దెనెక్కిన చరిత్ర ఎవరిదో ప్రజలందరికీ తెలుసు - డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన 680 ఎకరాల వక్ఫ్‌బోర్డు భూములను ఆక్రమణ దారుల నుంచి స్వాధీనం చేసుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, మైనార్టీ శాఖ మంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. అనంతపురం నగరానికి విచ్చేసిన ఆయన ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో విలేకర్లతో మాట్లాడారు. అంతకు ముందు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పలువురు వైకాపా నేతలు పుష్పగుచ్చాలు అందించి డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వక్ఫ్‌బోర్డులో అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా 680 ఎకరాల వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అయివుంటే వాటిని ఆక్రమణ దారుల నుంచి స్వాధీనం చేసుకుని వక్ఫ్‌బోర్డు పరిధిలోకి తీసుకొచ్చి చరిత్రలోనే తొలిసారిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనతను సాధించారన్నారు. వక్ఫ్ బోర్డు ఎన్నికలు ఈ నెల 9న ఉన్నాయన్నారు. అందులో భాగంగానే అనంతపురంలో ముతవల్లిలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొనబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించి మైనార్టీల పక్షపాతిగా గుర్తింపు పొందారని కొనియాడారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింల అభ్యున్నతి కోసం ఏ విధంగా కృషి చేశారో.. అదే స్ఫూర్తితో మీరు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అదే స్ఫూర్తితో ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి, రాజకీయ సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్రంలో నాలుగు ఎమ్మెల్యే, నాలుగు ఎమ్మెల్సీ పదవులతోపాటు డిప్యూటీ సీఎం శాసనసన మండలిలో డిప్యూటీ చైర్మన్‌లుగా మైనార్టీలకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. అదే విధంగా అనంతపురం నగరంలో నగర మేయర్, మార్కెట్‌యార్డు చైర్మన్ వంటి కీలక పదవులతోపాటు జనరల్ స్థానాలలో రాష్ట్రస్థాయి చైర్మన్ స్థానాలతోపాటు క్షేత్రస్థాయిలో ముస్లిం మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పిస్తూ ముస్లిం మైనార్టీలకు రాజకీయ గుర్తింపును తీసుకొస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఆర్థికంగా బలోపేతం చేయడంలో భాగంగా సంక్షేమ పథకాల్లో కూడా ప్రాధాన్యత కల్పిస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్ శర్మిల తెలంగాణలో ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతున్నారన్న ప్రచారంపై ఆయన స్పందిస్తూ అది ఆమె వ్యక్తిగత అంశమని రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదన్నారు. రాష్ట్రంలో ఎవరు దొంగ ఓట్లు చేసి అధికారంలోకి వచ్చారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలంతా వైసీపీ వైపు నడుస్తారని 2024 ఎన్నికల్లో వైసీపీ గెలుపులో మైనార్టీలు పని చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాకు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ తదితరులు పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు.

డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ఘనంగా మీడియా సెంటర్ 22వ స్నాతకోత్సవం

ప్రశాంతి నిలయంలో సాయిభక్తుల సందడి దృశ్యం

పుట్టపర్తి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి బాబా సన్నిధి ప్రశాంతి నిలయం నందు మీడియా సెంటర్ 22వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామందిరంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉండే శ్రీసత్యసాయి సేవా సంస్థలను సమన్వయ పరిచేప్రసార మాధ్యమం రేడియో సాయి మీడియ సెంటర్. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతీయ ఛానల్‌ల వాలంటీర్లు భక్తిగేయాలపనలు, నృత్యనాటికలు, షాయరీలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భగవాన్ సత్యసాయి బాబా జీవిత చరిత్రను వర్ణించే ఇసుక కళా ప్రదర్శన ప్రత్యేకతను చాటుకుంది. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ దంపతులు, ఛాన్సలర్ చక్రవర్తి భక్తులు, కళాకారులకు సన్మానాలు, సత్కారాలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు.

పెన్నానది పరివాహక ప్రాంతంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న దృశ్యం

- పెన్నానది పరివాహక ప్రాంతం ట్రాక్టర్ల జాతర
- ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటంలో అధికారయంత్రాంగం విఫలం
- రూ.లక్షలకు పడగలెత్తుతూ అసాంఘీక శక్తులుగా మారుతున్న ఇసుక అక్రమ రవాణాదారులు

పామిడి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పెనకచర్ల డ్యాం నుండి పామిడి మండల కేంద్రం, సరిహద్దు గ్రామాల సమీప పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా సర్వసాధారణంగా మారుతోంది. గత ఏడాది ఎంపిఆర్ డ్యాం నుండి పెన్నానదికి భారీగా నీటిని విడుదల చేయటంతో గుంతలమయమైన పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుక దిన్నెలతో నిండిపోయి ఇసుకాసులకు కాసుల పంట పండిస్తోంది. ఈనేపద్యంలో పెన్నానది పరివాహక ప్రాంతం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వందలాది ట్రాక్టర్లతో జాతరను తలపిస్తోందన్న పలు గ్రామాల ప్రజలు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇసుక అక్రమరవాణాపై ప్రభుత్వం పటిష్టమైన విధానాన్ని అమలు పరచకపోవడం

మిగతా 2లో...

జగన్‌ను గద్దె దింపి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

బహిరంగసభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

గుంతకల్లు టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

విచ్చలవిడిగా అప్పులు చేస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని అదోగతి పాలుచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దింపి రాష్ట్రాన్ని కాపాడుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్త ప్రచారజాతలో భాగంగా ఆదివారం గుంతకల్లుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అజంతా సర్కిల్‌లో బహిరంగసభను ఏర్పాటు చేశారు. రైతుసంఘం నాయకులు గోవిందు అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక్క కొత్త పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలను తరలిస్తున్నారన్నారు. రాప్తాడు వద్ద జాకీ,

మిగతా 2లో...

త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయండి

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నగరంలోని నడిమి వంక వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలోని నడిమివంక వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణపనులను ఆదివారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకుని త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నం కాకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట జెసిఎస్ కన్వీనర్ చింతకుట మధుతోపాటు అధికారులు పాల్గొన్నారు.

ప్రహరీగోడ పడగొట్టారు.. నిర్మాణాన్ని మరిచారు

లేపాక్షి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని పి.సడ్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ ఓ కాం ట్రాక్టర్ జెసిబి పనులు చేసే సమయంలో కొంతమేర పడిపోయింది. వివరాలు ఇలా వున్నాయి, పాఠశాల సమీపంలో రహదారి నిర్మాణం పనులు చేస్తున్న ఓ కాంట్రాక్టర్ కంకరను పాఠశాల ప్రహరీగోడ సమీపంలో వేసుకున్నారు. రహదారి పనులు పూర్తయిన వెంటనే ఆ కంకరను తరలించేందుకు జెసిబిని ఉపయోగించారు. కంకర జెసిబితో తీసే సమయంలో ప్రహరీగోడ కొంత మేర పడిపోయింది. మరికొంత గోడ చీలికలు ఏర్పడింది. సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఈ విషయంపై సంబంధిత కాంట్రాక్టర్‌కు పలుమార్లు తెలిపినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. సంబంధిత కాంట్రాక్టర్ ఒక్కోసారి ఒక్క మాట చెబుతున్నాడని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియచేస్తానని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నట్లు సమాచారం. ప్రహరీ పడిపోవడంతో గొర్రెలు, పశువులు పాఠశాల ప్రాంగణంలోకి వస్తున్నాయని, హెచ్ఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రహరీగోడకు మరమ్మతులు చేయించాలని హెచ్ఎం కోరుతున్నారు.

పెన్నానది పరివాహక ప్రాంతంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ

మొదటిపేజీ తరువాయి...ఫలితంగా మామూళ్ళ మత్తులో తూలుతున్న సంబంధిత అధికారుల అండదండలతో అక్రమ ఇసుకాసురులు వందలాది ట్రాక్టర్లతో యథేశ్చగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్నది పలువురి వాధన. మండల కేంద్రమైన పామిడి, వంకరాజుకాల్వ, పాళ్యం, అప్పాజిపేట, కోనేపల్లి గ్రామాల పెన్నాపరివాహక ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకున్న ఇసుకాసురులు ప్రతిరోజూ వందల ట్రాక్టర్లతో ఇసుకను యథేశ్చగా తరలిస్తున్నప్పటికీ సంబందిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. గతంలో రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులకు నెలవారిగా మామూళ్ళను ముట్టజెప్పి పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను యథేశ్చగా కొనసాగించిన ఇసుకాసురులు ప్రస్తుత నేపద్యంలో ఆయాశాఖల సిబ్బందిన తమకు అనుకూలంగా మలుచుకుని తమ ఇసుక అక్రమ రవాణా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదివరకూ ఇక్కడ వైసీపీ ఇన్‌చార్జ్‌గా కొనసాగిన నేత ప్రధాన అనుచరుడు మండల కేంద్రంలో గ్రామీణప్రాంతాల్లో ఆపార్టీ నాయకగణానికి అనుచరులైన శ్రేణులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తుంగా దనార్జనే ద్యేయంగా ముందుకెళ్తున్న అక్రమ ఇసుక రవాణాదారులు ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా వ్యవహరిస్తూ భవిష్యత్తులో ఆసాంఘీక శక్తులుగా మారే ప్రమాదముందని పలువురు వాఖానిస్తున్నారు. గ్రామీణప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణే ద్యేయంగా పోలీసుశాఖ ఒక్కో గ్రామానికి ఒక కానిస్టేబుల్‌ను నియమిచంటం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థలో బాగంగా ప్రతి సచివాలయంలో మహిళా పోలీసులు ఉన్నప్పటికీ గ్రామాల్లో యథేశ్చగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి అన్నివిధాల చర్యలు చేపడుతుండగా ఇక్కడి అధికారులు మాత్రం మామూళ్ళతో సరిపెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రకృతి ప్రసాందించిన ఇసుక కనుమరుగైతే భూగర్భజలాలు అడుగంటిపోయి రాబోవు కాలంలో త్రాగునీటి పథకాలకు ముప్పు వాటిల్లి చుక్కనీటి కోసం అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితులు నెలకొనడం ఖాయమని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పెన్నానది పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఇసుక కోసం పెన్నానదిలోనికి ప్రవేశం లేదని గతంలో ప్రకటించిన అధికారులు పర్యవేక్షణను మరిచారాన్నది జగమెరిగిన సత్యం. ఇసుక అక్రమరవాణాను నియంత్రించటానికి రెవెన్యూ, పోలీసు, గనులు భూగర్భశాఖ, గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో అక్రమ ఇసుక రవాణాను ఆపాల్సివుండగా ఆధిశగా చర్యలు శూన్యంగా మారాయి. పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాదారులు రాత్రికి రాత్రి వందలాది ట్రాక్టర్లతో ఆయాప్రాంతాల నుండి ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా నియత్రించాల్సిన అధికారయంత్రాంగం మామూళ్ళ మత్తులో మునిగిపోయి మీనవేశాలను లెక్కిస్తుందన్న విమర్శలున్నాయి. అధికారయంత్రాంగం చిత్తశుద్ధితో వ్యవహరించి మండల పరిదిలోని పెన్నప్ప దేవాలయం, సోరకాయలపేట, కోనేపల్లి, మండల కేంద్రమైన పి.కొండాపురం రైల్వేగేటు, వై.జంక్షన్, శివారుప్రాంతం ఖల్సాదాభా ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయగలిగితే పెన్నానది పరివాహ ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వందలాది ట్రాక్టర్లు పట్టుపడుతాయి మరి ఆదిశగా చర్యలు తీసుకోకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల పరిదిలోని పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలిపోకుండా చర్యలు చేపట్టి భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నెలకొనకుండా అభివృద్దికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని మండల ప్రజలు కోరుతున్నారు.

శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 3,ప్రభతవార్త

మండల కేంద్రంలోని టీడీపీ కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుడి కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తాప్పేస్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు మండల కన్వీనర్ గణేష్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,జిల్లా బీసి సెల్ ఉపాధ్యక్షులు దేవగానాపల్లి కృష్ణమూర్తి,మండల ప్రధాన కార్యధర్శి జయరామప్ప, ఉప్పార్లపల్లి శివకుమార్,చెన్నప్ప,రాష్ట్ర వాల్మీకి సాధికారత సభ్యులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బావిలో పడి వ్యక్తి మృతి

గుడిబండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రానికి సమీపంలోని బావిలో కృష్ణమూర్తి అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అమరాపురం మండలం హనుమంతనపల్లి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి (43) అనే వ్యక్తి బావి సమీపంలో ఉన్న నీటి తొట్టెలో తన బట్టలను శుభ్ర పర్చుకుని ఆరబెట్టి బావిలో స్నానం చేస్తుండగా ప్రమాద వశాత్తు కాలుజారి బావిలో పడి మృతిచెందినట్లు మృతుడు అన్న రంగధామప్ప గుడిబండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు పోలీసులు బావి వద్దకు చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించేందుకు మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు.

గడప గడప నిధుల ద్వారా ఆలదపల్లిలో అభివృద్ధి పనులు

కల్వర్టు నిర్మాణపు దృశ్యం
డ్రైనేజీ ఏర్పాటు చేసిన దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 3,ప్రభతవార్త

మండల పరిధిలో ఆలదపల్లి గ్రామ పంచాయతీ నందు ఉన్న ఆలదపల్లి కనకనపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయి. గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తున్న పరిస్థితుల్లో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆరుణ్ బాబు,మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కృషితో గ్రామ పంచాయతీ నందు దాదాపు 20 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న తెలిపారు.ఆలదపల్లి యందు డ్రైనేజీ పనులను సిద్దప్ప ఇంటి నుండి కరియమ్మ దేవాలయం వద్ద ఉన్న రోడ్డు వరకు చేపట్టినట్లు, అదే విధంగా శివరం రోడ్డు సమీపంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉన్న చోట ప్రత్యేక పైప్లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. విలేజ్ హెల్త్ సెంటర్ ముందు కల్వర్టు ఏర్పాటు,త్రాగునీటి కోసం ప్రత్యేక బోర్ వేయడం ద్వారా ప్రజల త్రాగునీటి ఎద్దడిని నివారించడం జరిగింది. కనకనపల్లి యందు గ్రామంలోని ప్రజల యేక్క త్రాగునీటి ఇబ్బందులను గుర్తించి ప్రత్యేక బోరును వేయడంతో పాటు అక్కడినుండి కొత్త పైప్ లైన్ ద్వారా నీటి సౌకర్యాన్ని ప్రజలకు ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వం గడప గడప కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి సచివాలయాలకు నిధులు విడుదల చేయడం ద్వారా అభివృద్ధి పనులను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ప్రజల సహకారంతో ఆలదపల్లి పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తుస్తానన్నారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధుల సహకారంతో భవిష్యత్తులో గ్రామానికి శుద్ధ త్రాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేసిన దృశ్యం

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరాజు

వధువరులను ఆశీర్వదిస్తున్న అనంతరాజు

గుడిబండ, సెప్టెంబర్ 3 ప్రభతవార్త

గుడిబండ మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో వరున్, నవ్యల వివాహం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి రొళ్ల జడ్పిటిసి, మడకశిర నియోజకవర్గం కుంచటి వక్కలిగ సంఘం అధ్యక్షులు అనంతరాజు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈక ఆర్యక్రమంలో కాంతరాజు, లోకేష్, హిరేతుర్పి బోజేగౌడ్, గిరి, దాసరపల్లి నాగరాజు, నాగేష్, రవికుమార్, మాంతేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన గుండుమల

వివాహ వేడుకల్లో గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, సెప్టెంబర్ 3 ప్రభతవార్త

మడకశిర నియోజకవర్గం టిఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు బూదిపల్లి జయ రామప్ప కుమారుడు లోకేష్ వివాహం కర్ణాటక రాష్ట్రంలోని దొడ్డబళ్లాపూర్ పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పే స్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా వీరశైవ అధ్యక్షులు దుర్గేష్, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, లాయర్ శివకుమార్, నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు, మద్దనకుంట షబ్బీర్, కొంకల్లు రామాంజి, చిత్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ షూట్ బహుకరణ

క్రీడాకారులకు క్రికెట్ మ్యాట్ వితరణ చేసిన న్యాయవాది రాధాకృష్ణ

మడకశిర టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మడకశిర పట్టణానికి చెందిన న్యాయవాది జి.రాధాకృష్ణ 17వేల విలువచేసే క్రికెట్ మ్యాట్‌ను ఆదివారం క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని కోరారు.

ఫుట్‌బాల్ క్రీడాకారులు ఆదిత్యను సన్మానించిన న్యాయవాది రాధాకృష్ణ :

పట్టణానికి చెందిన విద్యార్థి ఆదిత్య ఫుట్‌బాల్‌లో మంచి ప్రతిభ కనబర్చిన జాతీయస్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాది రాధాకృష్ణ విద్యార్థి ఆదిత్యకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. మడకశిరకి చెందిన విద్యార్థి ఆదిత్య జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి ఎంపిక కావడం అర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు డాక్టర్ రవి శంకర్, రాజా, భక్తర్, త్రిలోక్, సాయినాథ్, వేణు పాల్గొన్నారు.

యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు

అగళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రతి ఆర్‌బికె కేంద్రంలోనూ రైతుల కోసం కాంప్లెక్స్ సిద్దంగా ఉంది కానీ అగళి, పి.బ్యాడిగెర తదితర ఆర్‌బికె కేంద్రాల్లో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. పూల తోటలతోపాటు మిరప, రాగి, కూరగాయల చెట్లకు ఇతరాత్ర పంటలకు ఈ సమయంలో తప్పనిసరిగా యూరియాను రైతులు పొలాల్లో చల్లుతారు. అగళి ఆర్‌బికె కేంద్రంలో మరో రెండు చోట్ల యూరియా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సదరు విష యమై ఏఓ శేఖర్‌నాయక్‌ను చంద్రశేఖర్‌ను వివరణ కోరగా యూరియా కోసం ఇప్పటికే ఇండెంట్ పెట్టామని, సత్వరమే ఆర్‌బికెకు యూరియా వస్తుందని ఏఓ తెలిపారు.

పాతపెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు రామ్మోహన్

ఎస్‌టియులోకి చేసిన నాయకులను ఆహ్వానిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త

ప్రభుత్వం సిపిఎస్ విధానాన్నిరద్దు చేసి పాత పెన్షన్‌ను తప్ప మరే ఇతర ప్రత్యామ్నాయాన్ని ఒప్పుకునేది లేదని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు జి.రామ్మోహన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) ఆదేశాల మేరకు జిల్లాశాఖ ఆధ్వర్యంలో జి.రామ్మోహన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఆయన మాట్లాడుతూ, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయమైన ఉపాధ్యాయులు సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

ఎస్‌టియులోకి యుటిఎఫ్ నాయకుల చేరిక

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని యుటిఎఫ్ సీనియర్, జూనియర్ ఉపాధ్యాయులు నూతన ఎస్‌టియు సంఘంలోకి చేరారు. ఎస్‌టియుయొక్క సిద్ధాంతాలు, పనితీరు, విద్యారంగంలో ఉపాధ్యాయుల సమస్యల పట్లనిరంతర పోరాటాలు చేస్తూ అనేక విజయాలు సాధించడం జరిగిందని వారు కొనియాడారు. ఎస్‌టియులోకి చేరిన వారిలో జిల్లా కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రవిచంద్ర, సంపత్‌కుమార్, విజయ్‌కుమార్, వెంగమనాయుడు, సుధాకర్, కిష్టప్ప, రామాంజినేయులు, రామచంద్ర రాజు, శంకర్‌నారాయణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శ శ్రీనివాసులు, రాష్ట్ర అదనపు కార్యదర్శి కె.చంద్రశేఖర్, ఎస్‌టియు అనంతపురం జిల్లా అధ్యక్షులు జి.గోవిందు, రాష్ట్ర పూర్వపు ఆర్థిక కమిటీ సభ్యులు తిప్పన్న, కర్రన్న తదితరులు పాల్గొన్నారు.

...రాష్ట్రాన్ని కాపాడుకుందాం

మొదటిపేజీ తరువాయి...

చిత్తూరులో అమర్‌రాజా పరిశ్రమలే ఇందుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యేలు దొంగల ముఠాగా ఏర్పడి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇసుక నుండి మొదలుకుని భూ మాఫియా, మద్యం మాఫియాతో పెట్రేగిపోతున్నారన్నారు. గతంలో ట్రాక్టర్ 1600 రూపాయలు వున్న ఇసుక ఇప్పుడు 7 వేల రూపాయలకు చేరిందని గుర్తు చేశారు. హంద్రీనీవాను వెడల్పు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి దానిని పూర్తిగా విస్మరించారన్నారు. కనీసం పిల్ల కాలువలను కూడా తవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రం దయనీయ స్థితిలో వుందన్నారు. ఒంగోల్‌లో గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌కు సంబంధించి వరదలకు ఒక గేటు కొట్టుకపోతే దానిని ఏర్పాటు చేయడానికి ఆరుమార్లు టెండర్లు పిలిచినా ఒక్కరూ కూడా ముందుకు రాలేదన్నారు. దీన్నిబట్టి ప్రభుత్వంపై గుత్తేదారులకు ఎంత నమ్మకం వుందో అర్థమవుతుందన్నారు. కనీసం ఒక గేటు ఏర్పాటు చేయలేని ముఖ్యమంత్రి మూడు రాజాధానులు కడతానని కల్లిబొల్లి మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కేవలం గత 5 నెలల కాలంలోనే 55 వేల కోట్లు అప్పులు చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రం 9 లక్షల కోట్ల అప్పులు తెచ్చి నాశనం చేశారన్నారు. పదే పదే ప్రజలపై భారం మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. 7 మార్లు విద్యుత్ చార్జీలు పెంచడమే కాకుండా నరేంద్రమోడి సంస్కరణలను అమలు చేయడానికి సా ర్ట్ మీటర్ల ఏర్పాటుకు పూనుకున్నారని విమర్శించారు. పక్క రాష్ట్ర సిఎం కెసిఆర్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తుంటే ఇక్కడ మాత్రం విద్యుత్ కోతలు విచ్చలవిడిగా చేస్తున్నారన్నారు. జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలు లేక ఎక్కడివక్కడే ఆగిపోయాయన్నారు. మొదట్లో ప్రభుత్వమే కట్టిస్తామన్న జగనన్న ఇళ్లు ఇప్పుడు మీరే కట్టుకోవాలని నిరుపేదలపై వత్తిడి తెస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలంలో కేవలం 1.80 లక్షలతో ఎలా ఇళ్లు కడతారని ప్రశ్నించారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోలేదన్నారు. మోడీ, జగన్ ఇద్దరూ ఇద్దరేనని 12 కేసులు వున్న ముఖ్యమంత్రి జగన్ జైలుకు ఎందుకు పోలేదో ప్రజలు గమనించాలన్నారు. కేంద్రలోని మోడి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయాలు చేస్తోందన్నారు. మణిపూర్‌లో మారణహోమం సృష్టించి 159 మందిని బలి తీసుకున్నారని దుయ్యబట్టారు. మోడిని గద్దె దింపేందుకు 28 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పాటు కావడాన్ని గుర్తు చేశారు. త్వరలోనే మోడి గద్దె దిగే రోజు రాబోతుందని జోస్యం చెప్పారు. అంతకుముందు దోనిముక్కల ప్రాంతంలోని జగనన్న, టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పి.రామచంద్రయ్య, జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, నాయకులు వీరభద్రస్వామి, మహేష్, గోపినాథ్, ఎస్ఎండి గౌస్, రాముురాయల్, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే రోడ్డుప్రమాదంపై పల్లె దిగ్భ్రాంతి

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త

అనంతపురం-కదిరి నేషనల్ హైవేపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందడం పట్ల మాజీమంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సంఘటనలో బుక్కపట్నం మండలం మదిరేబయలు గ్రామానికి చెందిన ఎం.చిన్నస్వామి నాయక్(30), ఎం.చలపతి నాయక్ (37), ఎస్.భాస్కర్‌నాయక్(48) ముగ్గురు ఘనా స్థలంలోనే మృతి చెందగా మరొకరిని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మరణించినట్లు బంధువులు తెలియజేశారు. వెంటనే పోస్టుమార్టం పూర్తి చేసిన బాధితుల కుటుంబాలకు మృతదేహాలను అప్పగించాలని పల్లె అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే మరణించిన వారి కుటుంబాలకు తక్షణ సాయంగా ఆయన రూ.10వేల చొప్పున అందజేయడం జరిగింది. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, వారికి రావాల్సిన ప్రమాద బీమా, ఇతర సౌకర్యాలను వెంటనే వారి కుటుంబాలకు చెల్లించడంతో పాటు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని పల్లె డిమాండ్ చేశారు.

ఘనంగా బికే జన్మదిన వేడుకలు

బికే పార్థసారథి జన్మదిన సందర్భంగా పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

రొద్దం,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త

బికే పార్థసారథి 64వ జన్మదిన వేడుకలు రొద్దంలో ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రమైన రొద్దం బస్టాండ్ చావడి ఆవరణంలో రొద్దం మండల నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు నాయకులు బికే అభిమానులు, నందమూరి అభిమానులు,కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ.సి.హరీష్,,మురళి భారి కేక్ తీసుకురావడంతో బికే పార్థసారథి అక్కడికి చేరుకోని తన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి ప్రేమతో తినిపించడం జరిగింది.ఈ సందర్భంగా బికే నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడం జరిగింది.కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూల మాలలతో సత్కరించడం .రిగింది.ఈ కార్యక్రమంలో రొద్దం నరసింహులు, ఈ.చిన్నప్పయ్య,నరహరి, అశ్వర్తనారాయణ, చంద్రశేఖర్ నాయుడు,వెంకటేశులు, నారాయనప్ప, నాగరాజు, ఆదిశేష,పెద్ద చికల్‌రెడ్డి,టీడీపీ పార్టీ అనుబంద సంగాల నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా సీతారామాంజినేయస్వామి ఉత్సవాలు

- శాస్త్రోక్తంగా పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు

పూజలు నిర్వహిస్తున్న పండితులు

మూల విరాట్‌ను అలంకరించిన దృశ్యం

అగళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో సీతారామాంజినేయస్వామి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా వేద బ్రహ్మశ్రీలు రఘురాం శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి, సత్యనారాయణ శాస్త్రి, వైభవ శాస్త్రి, ఈ బృందం హోమాది కార్యక్రమాలను వేకువ జామునుంచే నిర్వహించారు. మహా మంగళ హారతి, పంచామృతాభిషేకాలను అగళి కరణం వంశస్తులు రాజారావు అన్నదమ్ముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ పూజల అనంతరం శ్రీరామ చంద్రమూర్తులను శాస్త్రోక్తంగా మరోచోటుకు మార్చి సదరు పాత దేవస్థానం ఉన్న స్థానంలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నూతన దేవాలయాన్ని నిర్మాణం చేయనున్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు మృతి

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త

పట్టణంలోని సిపిఎం సీనియర్ నాయకులు ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు ఆదివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, మృతి పట్ల సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలా రామాంజనేయులు దాదాపు 20 సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో ఉంటూ అనేక సేవలు కోనసాగించారు.తోలుత సిపిఐలో కూడా తన సేవలు కోనసాగించి, మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నిక కావడం, తదుపరి సిపిఎం పార్టీలో ఉంటూ రెండవ సారి కౌన్సిలర్‌గా ఉంటూ ప్రజలకు సేవలు కోనసాగించారు.సిపిఎంలో పట్టణ కార్యదర్శిగా,జిల్లా కార్యవర్గ సభ్యునిగా సేవలు సేస్తూ తదుపరి ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు కోనసాగించారు.పోలా రామాంజనేయులు మృతి చెందారన్న సమాచారాన్ని తెలుసుకున్న పలువురు కామ్రేడ్లు,జిల్లా పార్టీ లిడర్లు వారి స్వగృహానికి చేరుకోని సంతాపం తెలిపారు.

పోలా రామాంజనేయులు (ఫైల్ ఫోటో)

ఆలయంలో ఎలుగు బంటి సంచారం

03ATP03_03ATP03.qxd 03-09-2023 PM 11:17 Page 1

చేనేత సంఘం నేత పోలా మృతి

అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

చేనేత కార్మికుల సంఘం నేత పోలా రామాంజినేయులు అనంతపురంలో ఆదివారం మూడు గంటల 20 నిమిషాలకు అనంతపురం ఒకప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చనిపోయినట్లు సమాచారం. ఎపి చేనేతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఎం సీనియర్‌నాయకుడు పోలా రామాంజి నేయులు గత కొంతకాలంగా మెడనొప్పి వ్యాధితో పడుతున్నాడు. దీనికి తోడు షుగర్, గ్యాస్ సమస్యలు ఉన్నాయి.

ఇవి తీవ్రం కావడంతో గత వారం రోజుల క్రితం అనంతపురంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలోచికిత్స నిమిత్తం చేశారు. అయితే సమస్య తీవ్రం కావడంతో గత వారం రోజుల క్రితం అనంతపురంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. అయితే సమస్య తీవ్రం కావడంతోవైద్యులు వెంటిలేటర్‌పై చికిత్సలు అందిస్తువచ్చారు. ఆదివారంచికిత్స పొందుతూ మరణించారు. కామ్రేడ్ పోలా రామాంజినే యులు చేనేత రంగ సమస్యలపై నిరంతరం పోరాటం సాగించారు. కామ్రేడ్ పోలా రామాంజినేయులు చేనేత రంగ సమస్యలపై నిరంతర పోరాటం సాగించారు. హ్యాండ్‌లూమ్ పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించారు. చేనేత కార్మికులను ఐక్యం చేసి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను చేశారు. సిపిఎంలోనూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటంసాగించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా పని చేశారు. జిల్లాలో 57 వేల చేనేత కుటుంబాల జీవనం, సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తుల్లో పోలా రామాంజినేయులు ప్రముఖులు, చేనేత, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగించిన పోలా రామాంజినేయులు చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం సాగించడం గొప్ప వ్యక్తి రామాంజినేయులుకి అనంతపురం సిఐటియు జల్లా కమిటీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు

పద్మశాలి కులస్థుల సమస్యలపై పోరాటం చేస్తా

పద్మశాలి సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు జింకా సూర్యనారాయణ.

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:

అనంత జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుగా అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌కు చెందిన జింకా సూర్య నారా యణను ఆ సంఘం అధ్యక్షులు రవీంద్ర,ప్రధాన కార్యదర్శి శ్రీరాములు ప్రతిపాధించడంతో వారి ప్రతిపాదన మేరకు అనంత జిల్లాలోని పద్మశాలి కులస్థులు, సంఘ సభ్యులు జింకా సూర్యనారాయణను పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ఎంపిక చేయడంతో ఆయన రవీంద్ర,శ్రీరాములు నియ మాక పత్రం అందజేశారు.ఆదివారం మార్కండేయస్వామి దేవాలయంలో పద్మశాలి సంఘ సర్వసభ్య సమావేశంను జిల్లా అధ్యక్షులు రవీంద్ర అధ్యక్ష తన సంఘ సభ్యులు నిర్వహించారు.ఈ సమావేశానికి పద్మశాలిలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. ఈ సందర్భంగా రవీంద్ర, శ్రీరాములు మాట్లా డుతూ సంఘ సభ్యులు, కులస్థుల మేరకు జింకా సూర్యనారాయణను పద్మశాలి సంఘం నూతన జిల్లా అధ్యక్షులుగా ,ప్రధాన కార్యదర్శిగా పోతుల లక్ష్మీనర సింహులను ఎంపిక చేయడం జరిగిందని అనంత జిల్లాలో గల పద్మ శాలి కులస్థుల సమస్యలపై పోరాటం చేసి రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకవచ్చి వాటీని పరిష్కరానికి కృషి చేయాలని కృషి చేయాలని నూతన అధ్యక్ష. ప్రధాన కార్యదర్శిలను కోరారు. ఈ సందర్భంగా జింకా సూర్యనారాయణ మాట్లాడ ుతూ నేను సంఘంలో చురుకుగా చేస్తున్న సేవలను గుర్తించి నామీద నమ్మ కంతో పద్మశాలి సంఘ సభ్యులు,కులస్థులు నన్ను నూతన జిల్లా అధ్యక్షుని గా ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత జిల్లాలో గల పద్మశాలి కులస్థుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల ను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకపోవడం జరుగుతుందన్నారు.అదే విధంగా జిల్లాలోని పద్మశాలిలను అందరిని ఏకతాటిపైకి తీసుకవచ్చి పద్మ శాలిలు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా పాటుపడి వస్త్ర వ్యాపా రులపై జరుగుతున్న దాడులను ఖండిద్దామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చేనేతలను చిన్న చూపు చూస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి మన సత్తా ఏ మిటో నీరుపిద్దామన్నారు. అదే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత ఉత్పత్తులపై జీఎస్‌టీని ఉపస ంహరించనే వరకు పోరా టాలు చేద్దామన్నారు. నా ఎంపికకు సహకరిం చిన సంఘం అధ్యక్షుడు రవీం ద్ర, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు అనంత జిల్లా, రూరల్ మండలం లోని పద్మశాలి కులస్థులకు అందరికి కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగుతుందని జింకా సూర్యనారాయణ తెలి పారు.అనంతరం నూతనంగా ఎంపికైన వారిని సంఘ సభ్యులకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కారక్రమంలో పద్మశాలి సంఘనాయకలు రాజశేఖర్, గోవిం దరాజులు, శివప్ప, అశోక్ కుమార్, శివరుద్ర,రంగప్రసాద్, చంద్రశేఖర్, యుగంధర్, శివ, సత్యనారా యణ,వెంకటరామయ్య,సుజాత, చంద్రశేఖర్, నరసింహులు, రాజేంద్ర, జింకా సత్యనారాయణ,జింకా వెంకటేష్, జింకా కుమార్ బాబు, జింకా రామలింగ, జింకా నాగరాజు,జింకా మనోజ్‌కుమార్, పుత్తా ఎర్రిస్వామి, పుత్తా అక్కులప్ప,పుత్తా ఆదినారాయణ, పుత్తా కొండ దేవరకొండ రమణ, దేవం´కొండ రామాంజినేయులు, దేవరకొండ అక్కులప్ప, దేవరకొండ కుళ్ళా యప్ప, దేవరకొండ, శ్రీనివాసులు, మహేష్, వద్దిసిం గార య్య,గోరంట్ల శ్రీనివాసులు ,జక్క అంజినేయులు,పెద్ద ఎత్తు సంఘ సభ్య లు,కులస్థులు,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

జింకా సూర్యనారాయణను సన్మానిస్తున్న సంఘ నాయకులు

వైఎస్సాఆర్‌సిపి జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడుగా హెచ్.నాగరాజు

అనంతపురం రూరల్,సెప్టెంబర్03ప్రభాతవార్త:

వైఎస్సాఆర్‌సిపి అనంత జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడుగా అనంత రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయితీకి చెందిన హెచ్.నాగరాజును రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,వైఎస్సాసిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి,తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిలు ప్రతిపాధించడంతో వారు ప్రతిపాదన మేరకు అనంత జిల్లా కమిటీ అధ్యక్షులు ఫైలా నరసిం హరెడ్డి ఎంపిక చేసి హెచ్.నాగరాజుకు నియమాక పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా పైలా నరసింహయ్య మాట్లాడుతూ వైఎస్సాఆర్‌సిపి అనంత జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడుగా అనంత రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయితీకి చెందిన హెచ్.నాగరాజును ఎంపిక చేయడం జరిగిందని అనం త జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని హెచ్. నాగరా జును కోరారు. ఈ సందర్భంగా హెచ్.నాగరాజు మాట్లాడుతూ నేను వైకాపాలో చురుకుగా చేస్తున్న సేవలను గుర్తించి నామీద నమ్మకంతో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,వైఎస్సాసిపి సీనియర్ నాయకులు తోపు దుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో ,జిల్లా కమిటీ అధ్యక్షులు ఫైలా నరసింహయ్య ఎంపిక చేయడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేసి అదే విధంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రె డ్డిని మరోసారి ఎమ్మెల్యేను చేసుకుని, వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి రెండవసారి సిఎం స్థానం లో,ప్రకాష్‌రెడ్డిని మంత్రి స్థానంలో ఉంచడం కోసం నిరంతరం పాటు పడతా న్నారు.నా ఎంపికకు సహకరించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకా ష్‌రెడ్డి, వైఎస్సా సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపు దుర్తి చంద్రశేఖ ర్‌రెడ్డిలకు,జిల్లా కమిటీ అధ్యక్షులు ఫైలా నరసింహ య్యకు, అనంత జిల్లా, రూరల్ మండలంలోని వైకాపా నాయ కులకు, అందరికి కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగు తుందని ఆయన తెలిపారు.

హెచ్.నాగరాజు.

ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల్లో పనిచేస్తున్న 45 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించి మెమొ ంటో ప్రశంసా పత్రంతో పాటు ఒక మొక్కను అందచేశారు. ఆదివా రం ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార ్యక్ర మా నికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజులు హాజరయ్యారు. ఎస్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ ్యవస్థాపక అధ్యక్షు లు సుంకర రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాని ్న ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడు తూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో ఉన్నతమైన వృత్తి అని, ఉపాధ్యా యులు భవిష్యత్తు తరాలను నిర్మించే వారధులుగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఉపా ధ్యాయులను ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉత్త మ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమ నిర్వాహకులు సుంకర రమేష్‌ను ఈ సం దర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ పతికి రమేష్ నారాయణ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు షేక్ రియాజుద్ది, తెలుగు పండితులు జూటూరు షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతలతో ముఖ్యనేతలు

జ్యోతిప్రజ్వలన చేస్తున్న జిల్లా విద్యాధికారి నాగరాజు

గురుకుల పాఠశాలలో కంప్యూటర్ల చోరీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని నిరసన

నార్పల రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని బి.పప్పూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కంప్యూటర్ల దొంగతనం జరిగిన సంఘటనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ ఆదివారం ఎంఆర్‌పిఎస్, సిపిఎం, సిపిఐ అను బంధ పార్టీల నాయకులు గురుకుల పాఠశాలు ముందు నిరసన తెలి పారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప మాట్లా డుతూ గత ఏడాదిలో గురుకుల పాఠశాలలో 20 కంప్యూ టర్లు చోరీ జరిగిపప్పటికి అప్పటి ప్రిన్సిపాల్ ఎలాంటి చర్యలు తీసుకో లేదన్నారు. ఈ విషయంపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. అప్ప కమిటీ జిలా అధ్యక్షులు చిన్న ఆంజనేయులు మాట్లాడుతూ కంప్యూ టర్ల దొంగతనం కేసు అటెండర్ మీద వేసుకోవాలని ప్రిన్సిపాల్, సిబ్బంది అటెండర్ ఒత్తిడి చేశారన్నారు. ఈ నెల 15వతేదీలోపు విచారణ చేసి దొంగను అరెస్ట్ చేయాలన్నారు. లేకపోతే ఈ నెల 18న కెవిపిఎస్, ఎంఆర్ పిఎస్, సిపిఐ, సిపిఎం, దళిత సంఘాలన్నీ కలుపుకుని ఛలో బి.ప ప్పూరు స్కూల్ పేరుతో ఉద్య మాన్ని చేపడతామన్నారు. అదేవిధంగా అగ్రవర్ణాల వారు అధి కారులుగా పనిచేస్తుం డడంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాల అని బోర్డు పెట్టని పాపాన పోలే దన్నారు. నార్పల – ధర్మవరం రోడ్డుపై బైటాయించి నిరసన చేస్తుండ డంతో ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని వారితో మాట్లాడి సమస్య సద్దుమనిగించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పి ఎస్ నాయకులు రంగాపురం పుల్లన్న, సిపిఐ నాయకులు గంగాధర్, సుధాకర్, రమేష్, నారాయణప్ప, పెద్దన్న, షెక్షావలి, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు రమణ, నార్పల రాజు, హనుమంతు, గంగయ్య, పక్కీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

నాయకులను అదుపు చేస్తున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

హెచ్ఎల్‌సికి ముచ్చటగా మూడోసారి గండి

- కంట తడిపెడుతున్న రైతన్నలు

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధజలోని హెచ్ఎల్‌సి ప్రధాన కాలువ అనంతపురం జిల్లాకు జీవనది అని నమ్ముకున్న లక్షలాది మంది రైతులు పంటలను సాగు చేస్తూ సాగునీటితోపాటు తాగునీరు సైతం ఆశలకు హెచ్ఎల్‌సికి మూడవ గండి నిరాశ కల్పించిందని స్థానిక రైతులు అంటున్నారు. కర్ణాటకలోని 77వ కిలోమీటర్ వద్ద మూడవ సారి గండి పడిందని సమాచారం తెలిసింది. 1వ గండి ఆంధ్రలో 127 కిలోమీటర్ వద్ద, రెండవ గండి కర్ణాటక 78వ కిలోమీటర్ వద్ద 3వ గండి కర్ణాటకలోని 77వ కిలోమీటర్ వద్ద గండి పడినట్లు కర్ణాటక అధికారుల ద్వారా తెలిపారు. గత మూడు రోజుల క్రితమే హెచ్ఎల్‌సి కాలువకు నీరు వచ్చాయని, ఆదిలోనే అంత్యపాదంలా మూడు రోజులకే గండి పడిందంటే తాగునీరు, సాగునీరు అందేనా అని రైతన్నలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా, లేకా పాలకుల చేతకాని తనమా అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఎల్‌సికి సిబ్బంది కొరత మూలంగా మరమ్మత్తు నిధులు టిబి బోర్డు సమకూర్చడంలో విఫలమైందా.. అంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వర్షాలు లేక మరోవైపు తాగునీరు అందక ఎలా బ్రతకాలని లక్షలాది రూపాయలు అప్పులు చేసి పంటలు సాగు చేశామని రైతన్నలు అంటున్నారు. 3 రాష్ట్రాలు చర్యలు తీసుకుని అత్యవసర మరమ్మత్తుల నిధులు కేటాయించి హెచ్ఎల్‌సి పనులు పూర్తి చేసి తాగు, సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేశారు.

హెచ్ఎల్‌సికి గండి పడిన దృశ్యం

వైద్య విద్యార్థులకు కొనసాగుతున్న సాయం

యాడికి, సెప్టెంబరు3, ప్రభాతవార్తః ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడుతున్నా, అనారోగ్య సమస్య వేదిస్తున్నా పట్టుసడలక వైద్య విద్యకు ఎంపికైన స్వప్న, జయవర్ధన్‌లకు ఆర్థిక సాయమ ందించేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే దాత సీవీ రమణారెడ్డితో పాటు పలువురు దాతలు ముందుకు వచ్చి రూ.1,65,500 లు చేయూతనిచ్చిన సంగతి విది తేమ. వీరి పరిస్థితికి స్పందించి చెన్నైలో ఉంటున్న వీరారెడ్డిపల్లికి చెందిన వైద్యురాలు నాగలక్ష్మి రూ. 10 వేలు, పూణేలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచే స్తున్న క్రిష్టిపాడుకు చెందిన రేష్మా రూ.5 వేలు వారికి అందజేశారు. తమకు సామాజికబాధ్యతగా సాయమందిస్తున్న దాతలను చూసి మరింత స్ఫూర్తిని పొందుతున్నామని స్వప్న,జయవర్ధన్ పేర్కొంటున్నారు.

స్వప్నకు ఆర్థిక సాయమందిస్తున్న చాంద్‌బాషా, బాబా

వివాహ వేడుకలకు హాజరైన జె.సి అశ్మిత్‌రెడ్డి

యాడికి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తేదేపా నాయకుడు లక్ష్మణరావు ఆహ్వానం మేరకు మండల కేంద్రం లో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులైన ఆదిలక్ష్మి, మణికంఠరావులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి, రుద్రమనాయుడు, తదితరులు

వివాహ వేడుకలకు హాజరైన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలు వురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన వధూవరులతో కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

వివాహ వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం, దివాకర్ ఆడిటో రియం, ఎఎన్ఆర్ ఫంక్షన్‌హాల్, ఆంధ్ర నాంచారమ్మ ఫంక్షన్‌హాల్ ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైకాపా రాష్ట్ర కార్య దర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

వధూవరులతో రమేష్‌రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదించిన జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మా వతి కళ్యాణమండపం, దివాకర్ ఆడిటోరియం, కావేటి సముద్ర ంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు టిటిడి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి

ఉత్తమ అధ్యాపక అవార్డులకు ఎంపికైన ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అధ్యాపక అవార్డులు- 20 23 జాబితాలో ప్రభుత్వ ఆర్ట్ స్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యా పకులకు చోటు లభించింది. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆదివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో కళాశాల చరిత్ర అధ్యాపకుడు డాక్టర్‌కరణం సుధాకర్, బోటనీ విభాగానికి చెందిన ఎం.విష్ణుప్రియకు ఉత్తమ అధ్యాపక అవార్డులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే అధ్యాపక, అధాయ పకేతర బృందం, విద్యార్థులు వారికి అభినందనలు తెలిపారు. 5వ తేదిన విశాఖ పట్నంలో జరిగే కార్యక్రమంలో వారిరువురు ఈ అవార్డులను అందుకు ంటారు.

ఎంపికైన అధ్యాపకులు

నేడు టిటిడి బోర్డు సభ్యునిగా అశ్వర్థనాయక్ బాధ్యతల స్వీకరణ

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానంలో బోర్డు సభ్య నిగా అనంతపురం నగరానికి చెందిన మాజీ స్టేషన్ మేనేజర్ అశ్వర్థనాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ టిటిడి బోర్డు అధికారుల నిర్ణయం మేరకు సోమవారం బాధ్యతల స్వీకరణ చేపడుతున్నానని కుటుంబసభ్య లు, బంధుమిత్రుల సమక్షంలో బోర్డు సభ్య నిగా ప్రమాణస్వీకారం చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. తిరు మల తిరుపతి దేవస్థానం అభివృద్ధిలో బోర్డు సభ్యునిగా తనవంతు పా త్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

టిటిడి దేవస్థానం బోర్డు సభ్యుడు చందే అశ్వర్థనాయక్

కరాటే బెల్ట్ టెస్టు పరీక్షల్లో ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ప్రతిభా పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులు

వివాహానికి ఆర్థిక సాయం

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్‌కు చెం దిన దుగ్గమర్రి దస్తగిరి అనే ఎలక్ట్రి షీయన్ కార్మికుని కుమార్తె వివాహానికి ఆదివారం తాడిపత్రి భవన నిర్మాణ కార్మికుల సహకారంతో 15 వేల రూ పాయలను అందచేశారు. దుగ్గమర్రి దస్తగిరి గత మూడు సంవత్సరాల క్రితం అసోసియేషన్ సభ్యత్యం తీసుకున్నాడు. అయితే ప్రమాదవశాత్తు దుగ్గమర్రి దస్తగిరి మృతి చెందడంతో అతని భార్య, నలుగురు పిల్లల బ్రతుకుదెరువు కోసం తాడిపత్రి ఎలక్ట్రికల్ అసోసియేషన్ తరపున కిరాణ బంకు ఏర్పాటు చేసి సరుకులు అందించడం జరిగింది. అదేవి ధంగా దస్తగిరి పెద్దకుమార్తె జ్యోతి వివాహ నిమిత్తం 15 వేల రూపాయలను ఆమె తల్లి వరలక్ష్మికి అందచేశారు. అలాగే భవిష్యత్తులో పిల్లల ఉన్నత చదువుల కోసం మరింత సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, భవన నిర్మాణ కార్మికుల అనంతపురం జిల్లా అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నబిరసూల్, మాజీ అధ్యక్షులు పీరా, అమర్, తాడిపత్రి ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బాబా, అధ్యక్షులు కోనేటి రవి, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులుగా సూర్యచంద్రారెడ్డి నియామకం

యాడికి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షు లుగా యాడికి సూర్యచంద్రారెడ్డిని నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆదివారం ఒక ప్రకటన లో తెలిపింది. గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం కార్యాల యంలో సూర్యచం ద్రారెడ్డిని సన్మానించి అనంతరం నియామ కపత్రాన్ని అందచేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం నియమ నిబ ంధనలను అనుసరించి క్రమశిక్షణతో వుండి, రెడ్డి సంఘం అభివృద్ధికి, రెడ్ల ఐక్యతకు, రెడ్ల సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. రెడ్ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నియామకపత్రాన్ని అందచేశారు. తనను రైతు సంఘం విభాగ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు సంఘం తరుపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు రెడ్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సూర్యచంద్రారెడ్డిని సన్మానిస్తున్న రెడ్ల సంఘం

డీఈఓను పరామర్శించిన ఎమ్మెల్సీ

డీఈఓను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

జుబెయిన్ స్ట్రోక్‌తో 15 రోజులు పాటు చిక్సిత పొంది ఇంట్లో విశ్రా ంతి తీసుకుంటున్న అనంత పురం డీఈఓ ఎం.సాయి రామ్‌ను ఆది వారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతరెడ్డి, పిఆర్‌టియు జిల్లా నేత విష్ణువర్ధన్‌రెడ్డి పరామర్శిం చారు. అలాగే పలువురు ఎంఈ ఓలు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా డిఇఓను పరామ ర్శించడం జరిగింది.

జింకా సూర్యనారాయణ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి

టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 03ప్రభాతవార్త:

అనంత

04ATP03_04ATP03.qxd 03-09-2023 PM 11:19 Page 1

ఘనంగా బికె పార్థసారథి జన్మదిన వేడుకలు

- గజమాలతో ఘన సన్మానం - పోటెత్తిన అభిమానులు

చీనీ కాయల గజమాలతో బికె

కేకు తినిపిస్తున్న మాజీ మంత్రి పల్లె

64 కెజిల కేకు కట్ చేస్తున్న బికె

పెనుకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె. పార్థ సారథి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారి శ్రీకృష్ణదేవరాయ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కేకును బికె కట్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాద యాత్ర చేస్తూ దర్గా కూడలికి చేరుకున్నారు. భారీగా టపాసులు పేల్చి తెలు గుదేశం పార్టీ యువ నాయకులు హుజురుల్లాఖాన్, జావిద్‌లు ఏర్పాటు చేసిన చీనీ పండ్ల గజమాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. అనం తరం ర్యాలీ ఎన్టీఆర్ కూడలికి చేరుకుంది. ఎన్టీఆర్ పూలమా లవేసి బికె. నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ర్యాలీ చేరుకుంది. ఇక్కడ అభిమానులు పోటెత్తారు తమ అభిమాన నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అహుడా మా జీ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ తదితరులు బికెకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గుట్టూరుకు చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షుడు నాగరాజు గజమాలతో పార్థసారథిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కేశవయ్య, మునిమడుగు వెంకటరాముడు, రఘువీరా చౌదరి రవిశంకర్ లక్ష్మీనారాయణరెడ్డి, బాబుల్‌రెడ్డి, పోతిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ టిడిపితోనే భరోసా..

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - 9న డివిజన్ భవాని నగర్‌లో పర్యటన

భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రతి ఇంటికీ భరోసా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. ఆదివారం భవి ష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్ర మంలోభాగంగా 9వ డివిజన్ లోని భవాని నగర్‌లో పర్యటించారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి నాలుగు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నెలా మహిళలకు 1500 రూపాయలు వారి ఖాతాలో జమా, ఇంటి లో ఎంత మంది పిల్లలు ఉన్నా ప్రతి పిల్లవానికి సంవత్సరానికి 15 వేల చొప్పున వారి ఖాతాలో జమా చేస్తామని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతినెలా రూ.3వేలచొప్పున నిరుద్యోగ భృతి, బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, ప్రతి ఇంటికీ కుటుంబ స్వచ్ఛమైన మంచినీరు, అందిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అత్యధిక మెజార్టీతోనే గెలిపించాలని, ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ తోనే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, గత ఐదేళ్ల కాలంలో నగరా భజవృద్ధికి చేసిన కృషి గురించి వివరించారు. డిసెంబర్‌లో ఎలక్షన్లు జరుగుతున్నాయని, కార్యకర్తలు నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, దేవళ్ల మురలీ, మారుతి కుమార్‌గౌడ్, సరిపూటి రమణ, నటేష్ చౌదరి, సుధాకర్‌యాదవ్, రాయల్ రఘు, డాక్టర్ లక్ష్మిప్రసాద్, అజీజ్, బొమ్మినేని శివ, దాసరి శ్రీధర్, బంగి నాగ, పావురాల శేఖర్, జేఎం బాషా, మురళీ, వెంకటేష్, వన్నూరు, పోతుల లక్ష్మినరసిం హులు, తెలుగు మహి ళలు విజయ్‌శ్రీరెడ్డి, స్వప్న, సంఘ తేజశ్విని, శివబాల, కష్ణవేణి, జానకీ, సరల, వెంకటలక్ష్మి, కంటాదేవి, వరలక్ష్మి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక..ఇంకెన్నాళ్లో నాటిక..!

నాలుగేళ్లుగా నవ్వులపాలవుతున్న బాధితులు

గతంలో శ్మశానవాటికకు అధికారులు ఏర్పాటు చేసిన దారి

అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు

తాడిపత్రి,సెప్టెంబరు 3 ప్రభాతవార్తః ఆయువు పోయిన తర్వాత ఆరడు గుల నేలను చేరుకోవడానికి ఆ మృతదేహాలతో పాటు బంధుగణం కూడా దిక్కుతో చని స్థితిలో పడిపోతు న్నారు. తమ కాలనీలో ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రి య లకు ఆపసోపాలు పడాల్సివస్తోందని మృతుల బంధువులు నాలుగళ్లుగా అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా కనికరించడం లేదు. ఇలాంటి విపత్కర పరిస్థితికి యాడికి మం డలంలోని సి.లక్షుంపల్లి వేదికగా మారింది. ఇక్కడి ఎస్సీ కాల నీకి చెందిన దళితులు మంది వరకు నివాసం ఉంటున్నారు. ఈ కాలనీలో ఎవరైనా చనిపోతే ఆ మృతదేహాన్ని శ్మశాన వాటికకు తీసుకోని పోవడానికి సరైన దారిలేక ఎస్సీకాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా ఏళ్లుగా పొలాల మధ్య నుంచే మృత దేహాలను శ్మశాన వాటికకు తీసు కొనిపోతున్నామని ఎస్సీ కాలనీ వాసులు చెబుతున్నారు. అయితే నాలుగేళ్ల కిందట సదరు శ్మశానవాటిక దారి కి ఇరువైపులా ఉన్న రైతులకు, ఎస్సీ కాలనీ వాసులకు వివాదం తలె త్తడంలో దారి సమస్య తలె త్తింది. సదరు దారి మృతదేహాన్ని తీసుకొనిపో వడానికి వీలుగా లేదని ఎస్సీ కాలనీవాసులు, మేము అంగీక రించేది అంతే స్థాయిలోని దారినే అంటూ రైతులు ఎవరి వాదన వారు వినిపించడంతో సమస్య నలుగుతూ వస్తోంది. గతంలో తహ సీల్దార్ అంజనాదేవి సదరు సమస్యాత్మక దారిని పరిశీలించి నాలుగు అడుగుల వెడల్పుదారి వదలాల్సి ందేనంటూ ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవి అమలు కు నోచుకోలేదు. గ్రామంలో నుంచి శ్మశాన వాటికకు ఉన్న దారి గుండా మృతదేహాలను తీసు కొనిపోవడానికి ఆచారాలు అడ్డు వస్తున్నాయని, ఈ దా రిన వెళ్లేందుకు అనువుగా లేదని ఎస్సీ కాలనీ వాసులు వాపోతున్నారు. తమ శ్మశానవాటిక దారి సమస్యను తీర్చమని మండల స్థాయి పోలీసు, రెవె న్యూ అధికారుల మొదలు జిల్లా స్థాయి పోలీసు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపో యామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి తమ సమస్యను పరిష్కరిం చాలని ఎస్సీ కాలనీకి చెందిన 35 కుటుంబాల బాధితులు కోరుతున్నారు.

తుంగభద్ర హెచ్ఎల్‌సీకి మళ్లీ గండి.... కొళగల్ వద్ద ఘటన

- మొదటి గండి పడిన చోటే ఎదురు కాలువ గట్టుకు గండి పడిన వైనం

-గండి పడిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలిస్తున్న కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్

హెచ్ఎల్‌సీ కాలువకు గండి పడిన స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు మన్యం శ్రీధర్ తదితర రైతులు

గండి పడి దృశ్యం

బళ్లారి, సెప్టెంబర్03, ప్రభాతవార్త ; తుంగభద్ర హెచ్ఎల్‌సీ కాలువకు బళ్లారి తాలూకా కొళగల్ వద్ద మళ్లీ గండి పడింది. వారం రోజులక్రితమే కాలువకు గండి పడడంతో హెచ్ఎల్‌సీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పను లు చేపట్టి గండి పూడ్చివేత కార్యాన్ని పూర్తి చేసి కాలువకు నీరు వదిలారు. మళ్లీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో అదే ప్రాంతంలో గండి పూడ్చివేసిన ఎదురుగట్టుకు గండి పడడంతో కాలువలో నుంచి నీరు కొళగల్ చెరువులోకి వృథాగా పారుతుండడం రైతులు గమనించారు. తక్షణం తుంగభద్ర డ్యాం బోర్డు అధికారులకు, హెచ్ఎల్‌సీ అధికారులకు సమాచారం ఇచ్చారు.

దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరు కున్న అధికారులు గండిపూడ్చివేసేందుకు చర్యలు చేపట్టారు. పది రోజు ల వ్యవధిలో హెచ్ఎల్‌సీ కాలువకు గండి పడడంతో రైతుల పంటలకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి దాపరించిందని, స్థలాన్ని సందర్శిం చిన జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు మన్యం శ్రీధర్, రైతు నాయ కులు మాధవరెడ్డిలు తెలి పారు. గండిపడిన సమాచారం తెలుసుకున్న కంప్లీ ఎమ్మెల్యే గణేష్ కూడా గండిపడిన స్థలాన్ని సందర్శించి హెచ్ఎల్‌సీ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ తక్షణమే గండిపూడ్చివేత చర్యలు చేప ట్టాలని సూచించారు. పదేపదే కాలువకు గండి పడుతుండడం రైతులకు ఇబ్బంది సృష్టించిందని, త్వరితగతిన పను లు చేపట్టి కాలువకు నీరు వదలాలని ఎమ్మెల్యే గణేష్ అధికారులకు చెప్పారు.

ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజాద్ బాషాని సన్మానిస్తున్న దృశ్యాలు

అనంతపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీసంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి. అంజాద్ బాషాని ఆంధ్రప్రదేశ్ ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, సత్యసాయి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షాషు, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు రిజ్వాన్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఖాజా పీర్, వేముల నదీమ్ అహ్మద్, ముహెబ్, ఛాందు తదితరులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

దేశంలో సూడో సైన్స్ రాజ్యమేలుతోంది

- జనవిజ్ఞాన వేదిక ప్రథమ జిల్లా మహాసభలో వక్తలు

మాట్లాడుతున్న జన విజ్ఞాన వేదిక నాయకులు

పెనుకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

దేశంలో సూడో సైన్స్ రాజ్యమేలుతోందని జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలో పలువురు వక్తలు అన్నారు. ఆదివారం పట్టణంలోని గ్లోబల్ జన్ స్కూల్‌లో శ్రీ సత్యసాయి జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి ప్రథమ మహా సభ డాక్టర్ రామమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి మహేందర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శి ఆదిశేషులు ప్రసంగించారు. డాక్టర్ రామమూర్తి మాట్లాడుతూ.. భారత శాస్త్రజ్ఞులు చంద్రయాన్-3 విజయవతంగా ప్రయోగించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిగాంచారు. పాలకులు అశాస్త్రీయ విధానాలను అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సైంటిస్టులు, మేధావులు సుడోసైన్స్‌ని విశ్వసిస్తున్నారని అన్నారు. నేడు జనవిజ్ఞాన వేదిక బాధ్యతగా సైన్స్ అవగాహనా కార్యక్రమాల ద్వారా చైతన్యం తీసుకువస్తోందన్నారు. ప్రశ్నిస్తే అణచివేస్తున్నారని అన్నారు. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలలో సైన్స్ వ్యాప్తి చేస్తే మూఢ నమ్మకాల వైపు వెళ్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ధనాపురం వెంకట్రామిరెడ్డి, చైత న్య గంగిరెడ్డి, రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జిల్లా కమిటీ ఏర్పాటు : జిల్లా మహాసభలో జన విజ్ఞాన వేదిక జిల్లా నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవా ధ్యక్షులు వెంకటరామిరెడ్డి, అ ధ్యక్షులు ఎన్. మహిందర్‌రెడ్డి, ప్రధాన కార్యద ర్శి కెఎం. ఆదిశేషు, సహకార్యదర్శి ఈటి. రామమూర్తి, హరి, సుధాకర్, శా స్త్రప్రచార కమిటీ ఎంకె నబి, రాజశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు.

మీరేంచేస్తారో మాకు తెలియదు మా డబ్బులు మాకివ్వండి..!

- అధికారులు, పాలకవర్గం ముందు తేల్చి చెప్పిన బ్యాంకు డిపాజిటర్లు - చదువులు, పెళ్లిళ్ల కోసం డిపాజిట్ చేస్తే అన్యాయం చేస్తున్నారని ఆవేదన - బ్యాంకు నష్టాల్లో ఉన్నపుడు బయటపెట్టకుండా ఎందుకు దాచిపెట్టారని ప్రశ్న- ఉరవకొండ టౌన్ బ్యాంకు అత్యవసర సమావేశంలో నిరసనలు, నిలదీతలు

అధికారులు, బ్యాంకు పాలకవర్గ బాధ్యులను చుట్టుముట్టి ఆందోళన చేస్తున్న డిపాజిటర్లు

డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి వి.ఎ.శ్రీనివాసులును ప్రశ్నిస్తున్న డిపాజిటర్లు

బ్యాంకు ఉపాధ్యక్షుడు చంగల మహేష్ ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్న డిపాజిటర్లు

మాట్లాడుతున్న డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి వి.ఎ.శ్రీనివాసులు

ఉరవకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

బ్యాంకును కొనసాగిస్తారో లేక మూసేసుకుంటారో మాకు తెలియదు రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడి సంపాదించుకున్న డబ్బును పైసా పైసా కూడబెట్టుకొని పిల్లల చదువులు, పెళ్లిళ్ళ కోసం డిపాజిట్ చేశాం..మా డబ్బులు మాకివ్వండని ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు డిపాజిటర్లు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. బ్యాంకు నిండా మునిగిపోయేంతవరకు బ్యాంకు నష్టాల్లో ఉన్న విషయాన్ని బయటపెట్టకుండా ఎందుకు దాచి పెట్టారని మాకు అన్యాయం చేయాలని చూస్తే మా గోడు మీకు తగలకమానదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో గాంధీ బజార్‌లోగల బ్యాంకు సొంత భవనంలో ఆదివారం బ్యాంకు డిపాజిటర్లతో అత్యవసర సమావేశం సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసర్ వి.ఎ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరుగగా బ్యాంకు అధ్యక్షుడు సాదు కుళ్లాయిస్వామి గైర్హాజరుకాగా బ్యాంకు ఉపాధ్యక్షుడు చంగల మహేష్, డైరెక్టర్లు ఎన్.వెంకటస్వామి, గాజుల నాగరాజు, పెద్ద కోట్ల రమేష్, ఖాజా మైనుద్దీన్, మీనుగ ఎర్రిస్వామి, సీఈఓ వేదమూర్తి హాజరయ్యారు. సమావేశం ఆద్యంతం డిపాజిట్ల నిరసనలు, నిలదీతలతో కొనసాగగా డిపాజిట్ల చెల్లింపులపై ఆర్బీఐ నిర్ణయం కోసం వేచి చూడాలని నిర్ణయించారు.

వివరాల్లోకి వెళితే...90 సంవత్సరాల చరిత్ర కల్గిన ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు దివాలా దిశగా అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. బ్యాంకు 2.1 కోట్ల రూపాయలు నష్టాల్లో కూరుకుపోయిన నేపథ్య ంలో ఆర్బీఐ ఆదేశాల మేరకు గత రెండు సంవత్సరాల నుండి లావాదేవీలు నిలిచిపోయాయి. బ్యాంకులో ఎఫ్‌డీలు, ఆర్డీలు, సీసీల చేసిన మొత్తం 1,300 మంది డిపాజిటర్లకు 4.2 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా మెచ్యూరిటీ అయిన బాండ్లు తీసుకొని గత కొన్ని నెలలుగా డిపాజిటర్లు బ్యాంకు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బ్యాంకును నిలుపుకునేందుకు ఆర్బీఐ ఇచ్చిన నవంబర్ 24 గడువులోపు 2 కోట్ల రూపాయలు షేర్ క్యాపిటల్ సమకూర్చుకునే అవకాశం లేకపోవడంతో ఆర్బీఐవద్ద సెక్యూరిటీ డిపాజిట్ రూపంలోవున్న 2.94 కోట్ల రూపాయలు వెనక్కు తెచ్చుకొని వాటికి తోడు బ్యాంకు ద్వారా గృహాల మార్ట్‌గేజ్ కింద ఇచ్చిన 2.7 కోట్లు, బంగారు ఆభరణాల తాకట్టుపెట్టుకొని ఇచ్చిన 8 లక్షల రూపాయలు వసూళు చేసి డిపాజిటర్లకు సెటిల్ చేయడం ఒక్కటే మార్గమని అలా సెటిల్ చేయాలంటే బ్యాంకు లైసెన్సు రద్దు చేయాలని డిపాజిటర్లందరూ తీర్మాణం చేసి ఆర్బీఐకు పంపాల్సి ఉంటుందన్న బ్యాంకు పాలకవర్గం ప్రతిపాదన నేపథ్యంలో ఆదివారం సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి వి.ఎ.శ్రీనివాసులు అధ్యక్షతన 2వ సారి ఈ సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోగా వీలైనంత త్వరగా డిపాజిట్దా రులకు చెల్లింపులకు అనుమతులు ఇవ్వాలని ఆర్బీఐకు ప్రతిపాదనలు చేసేలా నిర్ణంచారు. ఈక్రమంలో బ్యాంకు కొనసాగుతుందా లేక మూతఎడుతుందా అన్న ప్రశ్నలకు కూడా సమాధానం కరువైంది.

వీలైనంత త్వరలో డబ్బులు వచ్చేలా చేస్తాం : ఆర్బీఐ నుండి వీలైంత త్వరగా సెక్యూరిటీ డిపాజిట్ డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకొంటున్నామని అవి రాగానే డిపాజిట్‌దారులందరికీ చెల్లిస్తామని సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి వి.ఎ.శ్రీనివాసులు అన్నారు. డిపాజిట్‌దారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత 2021, 22 సంవత్స రా ల్లో కరోనా కారణంగా రుణాల వసూళ్లు ఆగి పోవడం, ఇతరత్రా కారణాలతో ఉరవకొండ టౌన్ బ్యాంకుతో పాటు జాతీయ బ్యాంకులు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. లాభ నష్టాలు బా ్యం కులకు సహజమని బ్యాంకు ఆర్బీఐ నిబంధనలు మేరకే నడుస్తుందని వ్యక్తి గత నిర్ణయాలపై కాదన్నారు. బ్యాంకును నిలబెట్టుకోవడానికి పాలక వర్గం, అధికారులు కృషి చేస్తున్నామని షేరు ధనం పెంచుకోవడానికి చేస్తున్న ప్రయ త్నాలు ఫలించడంలేదన్నారు. డిపాజిటర్ల డబ్బులకు ఎలాంటి డోకా లేదని ఎఫ్‌డీ బాండ్ల క్లోజ్‌కు ఆర్బీఐ అనుమతులు కోరామన్నారు. త్వరలోనే నిర్ణ యం వెలువడుతుందని ఎవరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.

మీకు న్యాయం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం : డిపాజిట్‌దారులందరికీ న్యాయం చేయడానికి తాము శక్తి వంచనలేకుండా కృషి చేస్తున్నామని బ్యాంకు ఉపాధ్యక్షుడు చంగల మహేష్ అన్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో మీకు ఎలాంటి సాయం చేయలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. తమది కొత్త కార్యవర్గమని అందరూ గుర్తుపెట్టుకోవాల న్నారు. డబ్బులు ఎప్పుడిస్తామనేది ఇప్పటికిప్పుడు చెప్పలేమని ఆర్బీఐ సూచనల మేరకే నడుచుకుంటామని మాకు సహకరించాలన్నారు. బోర్డు రద్దు చేస్తూ తీర్మాణం చేస్తే తాము రాజీనామాలు చేసి వెళ్లిపోతామని ఆ తరువాత మీ పరిస్థితి గురించే ఆలోచిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24వరకు మెచ్యూరిటీ డిపాజిటర్లందరికీ డబ్బు చెల్లించేందుకు ఆర్బీఐను కోరుతున్నామన్నారు. ఆర్బీఐ షేరు ధనం పెంచుకునేందుకు ఇచ్చిన గడువు కూడా నవంబర్ 24తో ముగుస్తుందని ఆలోపే ఆర్బీఐ తగిన నిర్ణయం తీసుకుంటుందన్న నమ్మకం ఉందని తదుపరి అందరికీ న్యాయం చేస్తామన్నారు.

కదిరి మున్సిపల్ పిఐఓకు సమాచార కమిషన్ షోకాజ్ నోటీస్

మీడియాతో మాట్లాడుతున్న వెంకటరావి ఎరెడ్డి

కదిరి టౌన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీలో ఆర్టిఐ దరఖాస్తు దారునికి నిర్ణీత కాలంలో సమాచారం ఇవ్వని కదిరి మున్సిపల్ పౌర సమాచార అధికారికి రాష్ట్ర సమా చార కమిషన్ షోకాజ్ నోటీసులు ఆదివారం జారీ చేసింది. ఇందుకు సంబంధించి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి విలేకర్లకు తెలిపిన వివరాల మేరకు మున్సిపాలటీపరిధిలో ప్రత్యేక పాలన అధికారుల పాలన సమ యంలో చేపట్టినపనులు, ఖర్చుల వివరాలపై 2021 మే నెలలో దరఖాస్తు చేశారు. నిర్ణీత కాలంలో తనకు సమాచారం ఇవ్వకపోవడంతో జులైలో మొదటి అప్పిల్ చేశారు. దీంతో సమాచార కమిషన్ స్పందించి పిఐఒకు, మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం ఇవ్వలేని కారణంతో షోకాజ్ నోటీసులు పంపినట్లు ఆయన మీడియాకు తెలిపారు.

రైతు శ్రేయస్సును పెంపొందించడంలో ట్రై కలర్ కీలక పాత్ర

- వినూత్న శిలీంధ్ర సంహారిణ విడుదల చేసిన బెస్ట్ ఆగ్రో లైఫ్

శిలీంధ్ర సంహారిణి ట్రై కలర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

.రైతు శ్రేయస్సును పెంపొందించడంలో ట్రై కలర్‌కీలక పాత్ర పోషిస్తోందని బెస్ట్ ఆగ్రో లైఫ్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌బివిఆర్. ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ విమల్‌కుమార్ పేర్కొన్నారు. ఆగ్రో కెమికల్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ యొక్క తాజా శిలీంధ్ర సంహారిణి ట్రై కలర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంత, కర్నూలులో 600 కంటే ఎక్కువ మంది డీలర్లు, గుంటూరు నుంచి 1250 మంది కంటే ఎక్కువ డీలర్లు పాల్గొన్నారు. బెస్ట్ ఆగ్రో లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ విమరల్‌కుమార్ అలవాది మాట్లాడుతూ.. రైతులు, వ్యవసాయ సమాజంపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ట్రై కలర్‌కు ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా భారత దేశం అంతటా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడంలో రైతాంగం యొక్క శ్రేయస్సును పెంపొందిం చడంలో ట్రై కలర్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బెస్ట్ ఆగ్రో లైఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌బి విఆర్ ప్రసాద్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి రైతును చేరుకోవాలనే లక్ష్యంతో బహు ళజాతి కంపెనీలతో పోటీగా ధరలను అందిస్తున్నా మని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోనున్న జెఎన్‌టియు ఇద్దరు ఉపాధ్యాయులు

ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోనున్న విజి చిత్ర, పద్మ సువర్ణ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులుగా జెఎన్‌టియుఏకి చెందిన ఇద్దరు ఉపాధ్యాయునీలు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులుగా జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయునీలు అవార్డులను అందుకోనున్నారు. ఇంగ్లీష్ విభాగానికి చెందిన డా.వి.బి.చిత్ర, ఫిజిక్స్ విభాగానికి చెందిన డాక్టర్ ఆర్.పద్మసువర్ణలను ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చేతులు మీదుగా వీరు అవార్డులను అందుకోనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చిత్ర, పద్మ, సువర్ణలు జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ శశిధర్, రెక్టార్ శశిధర్‌లు అభినందించారు.

8న జరిగే ఛలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సిపిఐ ఆధ్వర్యంలో పోస్టర్ల విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

పెద్దపప్పూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ఈ నెల 8వతేదీన జరిగే ఛలో తిరుపతి బహిరంగసభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం పేర్కొన్నారు. ఆదివారం ఇందుకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి అనే నినాదంతో గత నెల 17వతేదీన విశాఖపట్టణం నుండి బయలుదేరిన సిపిఐ బస్సుయాత్ర ఈ నెల 8వతేదీన తిరుపతి బహిరం గసభతో ముగుస్తుందన్నారు. బస్సుయాత్రలో అనేక ప్రజా సమస్యలను రామకృష్ణకు ప్రజలు వివరించారన్నారు. వైసిపి పాలన వల్ల ప్రజలు విసిగి పోయారన్నారు. అటు కేంద్రం ఇటు రాష్ట్రం ప్రజలపై భారీగా పన్నులు వేస్తూ ప్రజలను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మోడి సర్కార్ దేశానికి ప్రమాదకరంగా మారిం దన్నారు. మోడి మరలా అధికారంలోకి వస్తే రాజ్యాం గాన్ని సమూలంగా నాశనం చేస్తాంన్నారు. ఈ బహిరంగ స భతో ముఖ్యమంత్రి ఓట మికి నాంది అవుతుందని ఆ యన త